
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1  సంచిక : 304  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శుక్రవారం 20 సెప్టెంబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 304 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 20 September 2024 PAGES : 8 PRICE : 5/-

# బీసీలపై స్పెషల్ ఫోకస్

- గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు కులాలవారీగా కార్పొరేషన్లు పెట్టి ఆకట్టుకుంది.
- తాజాగా కూటమి ప్రభుత్వం బీసీలకు నిజమైన ప్రోత్సాహం అందిస్తామంటూ ముందుకొస్తోంది.
- చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా మరో అడుగు ముందుకేస్తామంటోంది
- ఈమేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామంటోంది ప్రభుత్వం.



**విజయవాడ**

ఏపీలో కూటమి ప్రభుత్వం బీసీలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు కులాలవారీగా కార్పొరేషన్లు పెట్టి ఆకట్టుకుంది. ఆ కార్పొరేషన్ల వల్ల అట్టడుగు వర్గాలకు లాభం జరిగిందా, కేవలం చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేషన్ మెంబర్లు లబ్ధిపొందారా అనే విషయం పక్కనపెడితే తాజాగా కూటమి ప్రభుత్వం బీసీలకు నిజమైన ప్రోత్సాహం అందిస్తామంటూ ముందుకొస్తోంది. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా మరో అడుగు ముందుకేస్తామంటోంది. ఈమేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామంటోంది ప్రభుత్వం. దీనికోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. - మిగతా3లో




## అదానీ ఫౌండేషన్ భారీ విరాళం

- చంద్రబాబుకు చెక్ అందజేత
- సీఎం రిలీఫ్ ఫండ్ కు భారీగా విరాళాలు
- ఏపీలో వరద బాధితులకు రూ.25 కోట్ల భారీ విరాళం అందించిన అదానీ గ్రూప్
- రూ.25 కోట్ల విరాళంతో ముందుకొచ్చిన అదానీ గ్రూప్

**అమరావతి**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏపీలోని చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. వరదల ధాటికి చాలా మంది నిరాశ్రయులయ్యారు. వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 40 మందికిపైగా చనిపోయారు. - మిగతా3లో



## బీజేపీ ఓటమి ఖాయం

- కేకే సంచలన సర్వే.. ఎన్నికల్లో గెలుపు ఆ పార్టీదే..
- బీజేపీ ఒక టైటానిక్ షిప్
- మునిగిపోతున్న నావలా మారింది
- హర్యానాలో బీజేపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయి
- బీజేపీ కోర్ ఓటు ఎటూ పోవడం లేదు
- న్యూట్రల్ ఓట్లను మాత్రం నష్టపోతుంది



## అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం

- తెలంగాణ రాష్ట్రం తరహాలో ఏపీలో కూడా హైడ్రాను తీసుకువస్తాం
- వైసీపీ హయాంలో పనిచేసిన ప్రజాప్రతినిధులే చాలా అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు
- వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి కూల్చివేతలకు చర్యలు తీసుకుంటాం
- ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

## న్యాయం చేయండి



- హోమ్ మంత్రికి జెత్వాని వినతి
- హోం మంత్రి అనితను కలిసిన ముంబయ్ నటి జెత్వాని
- కుక్కల విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని హోంమంత్రిని కోరిన నటి జెత్వాని
- కేసు ముగిసే వరకూ విజయవాడలో భద్రత కల్పించాలంటూ వినతిపత్రం అందజేసిన ముంబయ్ నటి
- నిందితులు ఎంతటివారైనా చట్టపరంగా శిక్షిస్తామని ధైర్యం చెప్పిన హోంమంత్రి
- ఐపీఎస్ లపై చర్యలు తీసుకున్నందుకు హోంమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జెత్వాని కుటుంబం

**విజయవాడ**

తనపై అక్రమ కేసులు, వేధింపులపై విచారణ జరిపి.. కేసును విత్ డ్రా చేసుకోవాలని ముంబై నటి కాదంబరీ జత్వానీ కుటుంబం హోంమంత్రి అనితకు విజ్ఞప్తి చేశారు. నటి జత్వానీ, ఆమె తల్లిదండ్రులు సచివాలయంలో గురువారం హోంమంత్రిని కలిసి అరగంట పాటు భేటీ అయ్యారు. కేసు విచారణను వేగవంతం చేయాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ అయిన తన తల్లిదండ్రుల పట్ల విజయవాడ పోలీసులు వ్యవహరించిన తీరును హోంమంత్రికి వివరించారు. తనపై వేధింపులకు పాల్పడిన వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో పోలీసులు తన విషయంలో ఏ విధంగా వ్యవహరించారో హోం మంత్రి అనితకి వివరించినట్లు నటి కాదంబరీ - మిగతా3లో



## టీడీపీ, వైసీపీవి నీచ రాజకీయాలు

- తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం
- లడ్డూ తయారీకి జంతువుల నూనెలు వాడారన్న సీఎం చంద్రబాబు
- చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- సీఎం వ్యాఖ్యలు తిరుమల పవిత్రత, ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయన్న షర్మిల
- తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని షర్మిల డిమాండ్

## వైసీపీలో త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదు

- జగన్‌ను గెలిపించాలని ఆనాడు రాజీనామాలు చేశాం
- ఇచ్చిన మాటను జగన్‌రెడ్డి మరిచిపోయారు
- జగన్ మనస్తత్వం అందరూ తెలుసుకోవాలి
- ఒంగోలులో సభ ఏర్పాటు చేసి అక్కడ జనసేన కండువా కప్పుకుంటాను
- పవన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం
- తనతోపాటు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కలిసి జనసేనలో చేరుతారు



**అమరావతి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌రెడ్డికి విశ్వసనీయత లేదని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి సంచలన విమర్శలు చేశారు. వైసీపీలో త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌ను గెలిపించాలని ఆనాడు రాజీనామాలు చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను జగన్‌రెడ్డి మరిచిపోయారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. సభల్లో జగన్ ఎప్పుడూ తన గురించి మాట్లాడలేదని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వాపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ పవన్ కళ్యాణ్ తన గురించి మాట్లాడారని ప్రశంసించారు. తనపై పవన్ ఎంతో అభిమానంతో ఉన్నారని కొనియాడారు. పవన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. - మిగతా3లో

# న్యాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

జత్వానీ తెలిపారు. 'పోలీసులు నా విషయంలో, నా ఫ్యామిలీ విషయంలో దారుణంగా వ్యవహరించారు. ప్రస్తుతం ప్రభుత్వం వ్యవహరించిన తీరు అద్భుతంగా ఉంది. నాకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఇంకా విచారణ కొనసాగుతోంది. నాపై తప్పుడు కేసులు పెట్టిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను పూర్తి స్థాయి విచారణ తర్వాత సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఇంకెవరికీ జరగకూడదు. కేసును మరింత త్వరగా విచారణ చేయాలని కోరాను. నాకు జరిగిన నష్టానికి ఏపీ ప్రభుత్వం నుంచి నష్టపరిహారం కోరుతున్నా.' అని జత్వానీ పేర్కొన్నారు.నటి జత్వానీని కొందరు వ్యక్తిత్వ హననం చేస్తున్నారని ఆమె తరఫు లాయర్ నర్రా శ్రీనివాసరావు అన్నారు. 'ఈ కేసు రూట్ కాజ్ ఏంటో అందరికీ తెలుసు. ముంబైలో ఉన్న కేసును క్లోజ్ చేయించడం కోసమే జత్వానీపై ఏపీలో కేసు పెట్టారు. ఇక్కడ ఉన్న కేసు క్లోజ్ అయితే.. ముంబై కేసు గురించి ఆ రాష్ట్రంలో పోరాడతాం. ఐపీఎస్‌లు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారని ఎవ్వరూ అనుకోలేదు. జత్వానీ మీద కేసును విత్ డ్రా చేసుకుంటే ఆమె మీద పడిన మచ్చ పోతుంది. చట్టం



అందర్నీ సమానంగానే చూడాలి. కుట్రకు మూలం ఎవరు..? తెర వెనుక పెద్దలు ఎవరనేది విచారణలో తేలుతుంది. జత్వానీ ఫోన్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేశారు. ఫోన్ ఎక్కడ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారో మెసేజ్ కూడా వచ్చింది. జత్వానీని అరెస్ట్ చేసిన తర్వాత ఎవరికైనా చెప్పారా..? కాపీలు ఇచ్చారా..?.' అని ఆయన పలు ప్రశ్నలు సంధించారు.కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై తప్పుడు కేసులు పెట్టారని ముంబై నటి జత్వానీ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. ఇటీవలే ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఖూఖీ ఆంజనేయులు విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా , ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీలను సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణను డీజీపీ సస్పెండ్ చేశారు. అటు, పరారీలో ఉన్న వైసీపీ నేత విద్యాసాగర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నటి ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో ఆయన్ను ఏ1గా చేర్చారు. విద్యాసాగర్ దొరికితే కుట్ర కోణం వెలుగులోకి వచ్చే ఛాన్స్ ఉందని పోలీసులు భావిస్తున్నారు. కొత్త ప్రభుత్వం స్పందించిన తీరు వల్లే ధైర్యంగా తమ బాధను గొంతు విప్పి చెప్పుకోగలిగామని ముంబయ్ నటి జెత్వాని తండ్రి హోంమంత్రితో అన్నారు. కేసు నమోదైన అనంతరం తన వ్యక్తిత్వ హననానికి పాల్పడిన పత్రిక, ఛానల్ ల గురించి ముంబయ్ నటి జెత్వాని హోంమంత్రికి బావోద్వేగంతో వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా ఇంకా స్వేచ్ఛ రాలేదనడానికి నీ పరిస్థితి మరో ఉదాహరణ అంటూ హోంమంత్రి అనిత జెత్వానిని ఓదార్చారు.

# వైసీపీలో త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదు

మొదటిపేజీ తరువాయి

తనతోపాటు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కలిసి జనసేనలో చేరుతారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.

**జగన్ మనస్తత్వం అందరూ తెలుసుకోవాలి**

"పవన్ కళ్యాణ్‌తో భేటీ తర్వాత జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నాను. ఒంగోలులో సభ ఏర్పాటు చేసి అక్కడ జనసేన కండువా కప్పుకుంటాను. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నాతో జనసేనలోకి వస్తారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో పనిచేశాను. నా మీద నమ్మకంతో నాకు వైఎస్ రాజకీయ భిక్ష పెట్టారు. ఆరోజు జగన్‌తో కలిసి నడిచాం. నేను, 17మంది నేతలు కాంగ్రెస్‌కు రాజీనామా చేశాం. జగన్ ఎదగాలని మేము అప్పుడు ఉప ఎన్నికల్లో గెలిచి ప్రతిపక్షంలో ఉన్నాం. మా డబ్బులతో గెలిచి జగన్ వెంట నడిచాం. జీవితాంతం నా గుండెల్లో ఉంటారని జగన్ చెప్పారు. ఈ 17 మందిని వదలకుండా అండగా ఉంటాం అన్నారు. విశ్వసనీయత అని పదే పదే చెప్పే నువ్వు ఈ 17 మందిలో ఒక్కరినైనా మంత్రిని చేశావా. జగన్ మనస్తత్వం అందరూ తెలుసుకోవాలి. వైఎస్ మీద అభిమానంతో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వైసీపీలో కొనసాగాను" అని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

**నాకు పదవులు ముఖ్యం కాదు..**

"ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల జనసేనలోకి రాలేదు. నాకు పదవులు ముఖ్యం కాదు.. గౌరవం ముఖ్యం. పవన్ కళ్యాణ్‌కు ఇదే విషయాన్ని చెప్పి పార్టీ లోకి వస్తున్నా.



నా చేరిక మీద సోషల్ మీడియాలో ఏవో ట్రోల్స్ చేస్తున్నారు. కూటమి పక్షాన అందరం కలిసి పని చేస్తాం. పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం నా పని తీరు ఉంటుంది. మూడు పార్టీల నేతలను కలుపుకుని వెళ్తాం. అడిగిన వెంటనే ఆహ్వానించినందుకు పవన్‌కు ధన్యవాదాలు. ఒంగోలులో ఎప్పుడు చేరేది త్వరలో తేదీ ఖరారు చేస్తాం" అని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**ఈనెల 22న జనసేనలోకి వైసీపీ కీలక నేతలు**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో వైఎస్సార్‌సీపీ కీలక నేతలు బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను జనసేన కార్యాలయంలో భేటీ అయ్యారు. పలు కీలక విషయాలపై చర్చించారు. దాదాపు గంటపాటు ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఈనెల 22న జనసేనలో చేరుతున్నట్లు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఉదయభాను ప్రకటించారు. వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# టీడీపీ, వైసీపీవి నీచ రాజకీయాలు

**అమరావతి:** తిరుమల శ్రీవెంకటేశ్వరుడి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం నడుస్తోంది. ఈ పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల నూనెలు వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం కలకలం రేపింది. పవిత్రమైన తిరుమల ఆలయంపై అలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీసింది.

తిరుమలను అపవిత్రం చేస్తూ.. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ వైసీపీ లు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గురువారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతకు, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు.

కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి మచ్చతెచ్చేలా ఉన్నాయని, చంద్రబాబు చేసిన ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే.. సెంటిమెంట్ మీద రాజకీయం చేసే ఉద్దేశ్యమే లేకుంటే.. నెయ్యికి బదులు జంతువుల నూనెలు నిజంగా వాడి ఉంటే... తక్షణం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని షర్మిల డిమాండ్ చేశారు. లేదా సీబీఐతో (%జదీ×%) విచారణ జరిపించాలని అన్నారు. మహా పాపానికి, ఘోర అపచారానికి పాల్పడిన నీచులెవరో తేల్చాలన్నారు. సీఎం చంద్రబాబు తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉండాలని, నిజాలు నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ



డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిల చెప్పారు.

కాగా వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారంటూ సీఎం చంద్రబాబు బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని ఆరోపించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని అన్నారు. "తిరుమల లడ్డూ ప్రసాదాన్ని నాసిరకంగా మార్చేశారు. ఎన్ని ఫిర్యాదుల చేసినా శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారు. ఎన్నోసార్లు చెప్పాం. అయినా.. తిరుమలలో చాలా దుర్మార్గంగా ప్రవర్తించారు. చివరకు అన్న ప్రసాదంలోనూ నాణ్యత లేకుండా చేశారు. సాక్షాత్తూ స్వామి దగ్గర పెట్టే ప్రసాదం కూడా అపవిత్రం చేశారు. నాసిరకం సరుకులే కాకుండా, లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారు. ఈ రోజు స్వచ్ఛమైన నెయ్యి తెమ్మన్నాం. ప్రక్షాళన చేయమని చెప్పాం. ఇప్పుడు నాణ్యత పెరిగింది. ఇంకా నాణ్యత పెంచుతాం. వేంకటేశ్వరస్వామి మనరాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టం. ఆయన కోసం ప్రపంచం మొత్తం మన దగ్గరకి వస్తోంది. అలాంటప్పుడు తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని చంద్రబాబు అన్నారు.


కాగా యూఎస్ పర్యటనలో భాగంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ, శివసేన స్పందించిన తీరు పట్ల ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాహుల్ నిజాలు మాట్లాడితే.. తీవ్రవాదమంటారా? అంటూ ఆ రెండు పార్టీలను ఈ సందర్భంగా ఆమె నిలదీశారు. రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యముందా అని బీజేపీ, శివసేన నేతలను వైఎస్ షర్మిల ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అలాగే బీజేపీకి కొత్త అర్థం చెప్పారు. ఆ పార్టీ మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ప్రజలను విడగొట్టి.. వారి మధ్య మంట పెట్టి అందులో చలి కాచుకుటుందని వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ, శివసేన స్పందించిన తీరును అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. బుధవారం విజయవాడలో వైఎస్ షర్మిల నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఆ పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు.

# పుంగునూరుకు దూరంగా పెద్దిరెడ్డి...

తిరుపతి : చిత్తూరు జిల్లా పాలిటిక్స్ లో పెద్దాయనగా పుంగనూరులో పెద్దిరెడ్డికి ఇంపార్టెన్స్ ఉన్నా.. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో అక్కడ సీన్ రివర్స్ అయ్యింది. పెద్దిరెడ్డి ఫ్యామిలీకి తిరుగులేని పుంగనూరులో ఇప్పుడు పర్యటించాలంటేనే పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. పెద్దిరెడ్డితో పాటు, తమ్ముడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, కొడుకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇలా ముగ్గురూ ఫ్యామిలీ మెంబెర్స్ గెలిచినా ఆ ఫ్యామిలీకి ఇప్పుడు అక్కడ చుక్కెదురవుతోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పుంగనూరులో పెద్దిరెడ్డి ఫ్యామిలీ పర్యటించాలంటే భారీ పోలీసు బందుబస్తు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు స్థానిక ప్రజాప్రతినిధులుగా ఉన్నా ఆ నియోజకవర్గంలో వారి పర్యటన సాఫీగా సాగని పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గాల పునర్విభజన అంశం పుంగనూరు పాలిటిక్స్ లో కొత్త అంశాన్ని తెరమీదికి తెచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత మండలం సదుం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో పుంగనూరు నుంచి విడిపోతుందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో పెద్దిరెడ్డి ఇక పుంగనూరుకు దూరం అవుతారంటూ చర్చ నడుస్తోంది. పెద్దిరెడ్డి వర్గంపై ప్రభావం చూపేలా జరుగుతున్న ఈ ప్రచారం వైసీపీ కేడర్ లో గందరగోళానికి కారణం అయ్యింది. ఈ నేపథ్యంలోనే పుంగనూరులో పర్యటించడమే పెద్దిరెడ్డి ఫ్యామిలీకి ఇబ్బందికరంగా మారడం, పుంగనూరుకు ప్రస్తుతం పెద్దిరెడ్డి కూడా దూరంగా ఉండటం కేడర్ కు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రచారం వాస్తవమని క్యాడర్ నమ్ముతున్న పరిస్థితుల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పర్యటన, చేస్తున్న కామెంట్స్ ఆసక్తికరంగా మారాయి..భారీ భద్రత మధ్య పుంగనూరు నియోజకవర్గంలో రోజుకో మండలాన్ని చుట్టేస్తున్న ఎంపీ మిథున్ పుంగనూరు కన్నతల్లి లాంటిదని, పుంగనూరును వదిలి వెళ్ళమని కేడర్ కు హామీ ఇస్తూ వస్తున్నారు. పుకార్లను నమ్మొద్దని, పునర్విభజన జరిగితే పుంగనూరు నుంచి ఎమ్మెల్యేగా తానే పోటీ చేస్తానంటూ ప్రకటన చేయాల్సి వచ్చింది. ఇలా ఎంపీ ఇస్తున్న భరోసా ఇప్పుడు పుంగనూరు పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది.

## అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం

**గుంటూరు జిల్లా:** తెలంగాణ రాష్ట్రం తరహాలో ఏపీలో కూడా హైడ్రాను తీసుకువస్తామని ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు. ఏపీలో కూడా చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని ఆరోపించారు. ఇవాళ(గురువారం) ఏపీ సచివాలయంలో మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... త్వరలోనే ఏపీలో కూడా హైడ్రా తరహాలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.



వైసీపీ హయాంలో పనిచేసిన ప్రజాప్రతినిధులే చాలా అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు చేశారు. వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి కూల్చివేతలకు చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు.

## ఏపీకి అదానీ ఫౌండేషన్ భారీ విరాళం..

-మొదటిపేజీ తరువాయి

లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. విజయవాడలో బుడమేరు పొంగి.. పదుల సంఖ్యలో కాలనీలు జలమయమయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలంటూ బాధితులు వేడుకుంటున్నారు.

అయితే.. ఆపత్కాలంలో మేమున్నామంటూ ముందుకొస్తున్నారు దాతలు. ఇప్పటికే సినీ రంగానికి చెందిన వారితోపాటు.. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు ఏపీకి భారీగా విరాళాలు అందించారు. తాజాగా అదానీ గ్రూప్ కూడా బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చింది. ఈ క్రమంలో నేడు ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ రూ.25 కోట్ల విరాళం తాలూకు పత్రాలు అందించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... అదానీ ఫౌండేషన్ చైర్ పర్సన్ ప్రీతి అదానీకి, అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీకి కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బీభత్సంతో కుదేలైన రాష్ట్ర ప్రజల జీవితాలను మళ్లీ నిలబెట్టడంలో మీ విరాళం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అంటూ అదానీ గ్రూప్ ను ఉద్దేశించి చంద్రబాబు ట్వీట్ చేశారు.

## బీసీలపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సంబంధించిన ఫైల్ పై ఈరోజు మంత్రి వర్గ సమావేశంలో చర్చిస్తారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేయడానికి ఇది సన్నాహక కార్యక్రమంగా తెలుస్తోంది. టీడీపీ ప్రభుత్వంలో అమలైన ఎన్టీఆర్ విదేశీవిద్య, విద్యోన్నతి పథకాలను పునరుద్ధరించాలని కూడా సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు లబ్ధిదారులుగా ఉన్న పథకాల నిబంధనల్లో మార్పులు చేయాలని, ఎక్కువ మందికి లబ్ధి కలిగేలా నిబంధనలు సవరించాలని ఆయన చెప్పారు. 26 జిల్లాలకు సంబంధించి ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మాణాలు చేపట్టాలని, దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని కూడా సీఎం సూచించారు. ఇక బీసీ స్టడీసర్కిళ్లు నిధులు లేక కార్యకలాపాలు స్తంభించాయని, వాటికోసం వెంటనే రూ.10 కోట్లు విడుదల చేయాలని చెప్పారు. సచివాలయంలో బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమశాఖల సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు చంద్రబాబు. బీసీ రిజర్వేషన్ ఫైల్ సహా ఇతర కీలక అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఏపీలో 139 బీసీ ఉపకులాల వారికి లబ్ధి చేకూర్చేలా కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించడానికి కూడా కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. 56 బీసీ కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కులాలు, ఉప కులాల వారీగా కార్పొరేషన్ల పునర్ వ్యవస్థీకరణ ఉండాలన్నారు. బీసీల అభ్యున్నతికి కేంద్రం కూడా పలు పథకాలు అమలు చేస్తోంది. ప్రతి ఏడాదీ రూ.100కోట్ల మేర రాయితీ రుణాలు అందిస్తుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం రూ.38 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ గా విడుదల చేయాల్సి ఉంటుంది. ఆ నిధుల్ని తక్షణం విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఇక గత ప్రభుత్వం వదిలి పెట్టిన బకాయిల విషయంలో కూడా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. గురుకుల విద్యార్థులకు రూ.110 కోట్ల మేర డైట్ ఛార్జీలు, రూ.20.52 కోట్ల మేర కాస్మొటిక్ ఛార్జీలను గత ప్రభుత్వం బకాయి పెట్టిందని, వాటిని తమ ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు చంద్రబాబు. ఇక బీసీ హాస్టల్స్ మరమ్మతులు, విద్యాసామగ్రి ఖర్చులు, స్కాలర్ షిప్ లకు సంబంధించి రాష్ట్ర వాటాను కూడా వెంటనే విడుదల చేస్తామన్నారు. బీసీ భవన్, బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు గతంలో తాము ప్రారంభించామని, ఆగిపోయిన చోట్ల తిరిగి నిర్మాణాలు ప్రారంభించాలని, వాటికి అవసరమయ్యే నిధుల్ని వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. ఇక బీసీలకు సంబంధించి బీసీ రక్షణ చట్టం రూపకల్పనకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.

## 'సిక్కోలులో బాబాయ్, అబ్బాయ్ మార్క్

**శ్రీకాకుళం :** బాబాయ్ అబ్బాయిలపై సిక్కోలు జిల్లా అభివృద్ధి మంత్రం ఆధారపడి ఉంది. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు పదవులు వచ్చాయని అంతా అన్నారు. జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ప్రజలు భావిస్తున్నారు. రామ్మోహన్ నాయుడు గత పదేళ్లుగా శ్రీకాకుళం ఎంపీగానే ఉన్నారు. ఆయన పార్లమెంటులో వివిధ సమస్యలపై గళం విప్పడంతో ప్రధాన మంత్రి మోదీ దృష్టిలో పడ్డారు. అంతేకాకుండా సీనియర్ కేంద్ర మంత్రులతో కూడా ఆయనకున్న సత్సంబంధాలే ఇప్పుడు సిక్కోలు జిల్లా అభివృద్ధికి ఆస్కారం ఏర్పడనుంది. ప్రధానంగా జిల్లాలోని ఆముదాలవలస, పలాస, రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందిశ్రీకాకుళం రోడ్ మీదుగా నడిచే వివిధ రైళ్లుకూడ అక్కడ స్టేషన్ లో నిలిచేందుకు కృషి చేశారు. కేవలం శ్రీకాకుళం జిల్లాపైన కాకుండా రాష్ట్రంపై రామ్మోహన్ నాయుడు దృష్టి సారించారు. మొన్నటికి మొన్న విజయవాడ ఎయిర్ పోర్టులో ప్రత్యేక మార్గాన్ని ప్రారంభించారు. దేశంలో తొలిసారి అని ప్రకటించారు. ఇక రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, సారవకోట మండలాల్లో ఏడు లిఫ్టు ఇరిగేషన్లు పడకేయగా వాటిన్నింటిని పునరుద్దరించారు. కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి ఈ ఏడాది సుమారు రెండు వేల ఎకరాలకు నీరందించేందుకు కృషి చేశారు. ఇక గత ఐదేళ్లుగా గొట్టా బ్యారేజ్ నుంచి పలాస నియోజకవర్గంలోని వజ్రపుకొత్తూరు మండలానికి సాగునీరు గగనమైంది. దాదాపు అరకోటి రూపాయలతో ఎడమకాలువ మరమ్మత్తు పనులు చేపట్టి వంశధార సాగునీరు శివారు ప్రాంతాలకు అందివ్వడంతో ఆప్రాంతీయుల్లో ఆనందం పొంగి ప్రవహించిందిటెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. కొత్తమ్మ తల్లి జాతర సంబరాలు ప్రభుత్వం నిర్వహించడమే కాకుండా దాదాపు కోటి రూపాయలు మంజూరుకు కృషి చేశారు. ఇలా ప్రభుత్వం ఏర్పడిన తొలి వందరోజుల్లో బాబాయ్, అబ్బాయ్ తమ మార్కును చూపించారని స్థానికంగా వినిపిస్తోంది. విశాఖకు రైల్వే జోన్ డిమాండ్ అర్థ శతాబ్దంపైగా ఉంది. ఇప్పటికి 55 ఏళ్ల కిందట విశాఖకు రైల్వే జోన్ కావాలని ఆనాటి విశాఖ లోక్ సభ సభ్యుడు తెన్నేటి విశ్వనాథం పార్లమెంట్లో గళమెత్తారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సమయంలో కొత్త జోన్లు ప్రకటించినా విశాఖకు ఆ అదృష్టం దక్కలేదు. ప్రధానిగా వాజ్ పేయ్ హయాంలోనూ మరికొన్ని రైల్వే జోన్లను ఇచ్చారు. అయినా కూడా విశాఖ పేరు ప్రస్తావనకు లేదు, విభజన హామీలలో చివరికి చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. కానీ ఇంకా రైల్వే జోన్ కూతను మాత్రం విశాఖ వాసులు వినలేదు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చేశామని 2019 ఎన్నికల ముందు కేంద్రం ప్రకటించింది. కానీ అయిదేళ్లలో అడుగు ముందు పడలేదు. దానికి వైసీపీ ప్రభుత్వం భూమి చూపించలేదని కేంద్రంపేర్కొంది. తాము భూమి ఇచ్చామని వైసీపీ చెప్పింది. ఎక్కడ గ్యాప్ ఉందో తెలియదు కానీ అలా ఆ ప్రాజెక్ట్ అయితే నిలిచిపోయిందిప్రస్తుతం ఏపీలో, కేంద్రంలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. దాంతో బీజేపీ రైల్వేజోన్ ఇవ్వడం పెద్ద సమస్య కాదు. ఏపీ సీఎం చంద్రబాబుకూడా అడిగి తెచ్చుకోగలరు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సందర్శించిన కలెక్టర్ తమీమ్ అన్సారీయా




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 19)
కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ నూతన బ్లడ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ హెూదాలో గురువారం ఉదయం సందర్శించారు. వారిని రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్, మేనేజింగ్ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. మొదటగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ హెన్రీ డోలాల్ట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్లడ్ సెంటర్ ఏర్పాటుకు గత కొన్నేళ్లుగా చేసిన కృషిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా చైర్మన్ ప్రకాష్ , జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లోని మూడు కోట్ల ఆధునిక పరికరాలను, వాటి పనితీరును బ్లడ్ సెంటర్ మెఫికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ యొక్క ఒక ఎకరా ప్రాంగణం మొత్తం పరిశీలించారు. బ్లడ్ సెంటర్‌కు వచ్చేందుకు మున్సిపల్ ఫిల్టర్ బెడ్ నుండి మరో మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు కావలసిన ఆదేశాలను కమీషనర్ (తరువాయి 4లో...)

# సిఎం చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ

## సిఎం జిల్లా రాక నేపథ్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 19)
ఈ నెల 20వ తేదీన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలోని మద్దిరాలపాడులో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి రానున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌లు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఆనంతరం ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామంలో సభ, చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక వద్ద గల హెలిప్యాడ్ ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాలను, బారికేడ్ల ఏర్పాట్లు, సీఎం (తరువాయి 4లో...)



# పదవులు ఆశించలేదు...

## స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నా...!!

### ఉప ముఖ్యమంత్రి పవన్‌తో మాజీ మంత్రి బాలినేని భేటీ

### నమ్మిన వారికి జగన్ న్యాయం చేయలేదు

### భేటి తర్వాత బాలినేని సంచలన వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 19)
వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు వైఎస్ జగన్‌కు లేఖ పంపిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను జనసేన కార్యాలయంలో కలిశారు. గంటపాటు ఆయనతో చర్చలు జరిపారు. అనంతరం బయటికి వచ్చిన బాలినేని తన మాజీ పార్టీ వైసీపీతో పాటు మాజీ బాస్ వైఎస్ జగన్ పై విరుచుకుపడ్డారు. జనసేనలో తన చేరిక పైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒంగోలులో పవన్ కళ్యాణ్ సమక్షంలో సభ ఏర్పాటు చేసి జనసేనలో చేరబోతున్నట్లు బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. త్వరలో మంచి రోజు చూసుకుని ఈ కార్యక్రమం పెట్టుకుంటామన్నారు. తనతో పాటు పాటు చాలా మంది వైసీపీ నేతలు జనసేనలో చేరతారని బాలినేని తెలిపారు. వైఎస్ఆర్ తరవాత జగన్ పార్టీలో జాయిన్ అయ్యానని, మంత్రిగా రాజీనామా చేసి జగన్ వైపు వచ్చానని, జగన్ కోసం మంత్రి పదవి వదిలి వచ్చానని బాలినేని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వైఎస్ఆర్ కుటుంబం కోసం మంత్రి పదవి వదిలి వచ్చానని, తనతో పాటు 17 మంది ఎంఎల్‌ఏలు జగన్ కోసం రాజీనామా చేసి వచ్చారని బాలినేని తెలిపారు. ఆ 17 మందికి జగన్ న్యాయం చేయలేదన్నారు. సీఎం అయ్యాక 17 మంది మంత్రులుగా ఉంటారు, మీ తరవాతే మిగిలిన వాళ్ళు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనకూ బోస్‌కి మంత్రి పదవులు ఇచ్చారని, అవీ మధ్యలో లాగేసుకున్నారని బాలినేని ఆక్షేపించారు. మిగిలిన 15 మందికి ఒక్కరికీ మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. వైఎస్సార్‌పై ప్రేమతో ఇంతకాలం వైసీపీలో ఇబ్బందులు పడి కొనసాగినట్లు బాలినేని తెలిపారు. ఎన్నికల ముందే జనసేనలో చేరాలని అనుకున్నా, కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కుదరలేదన్నారు. ఎలాంటి డిమాండ్ లేకుండా జనసేనలో చేరుతున్నట్లు బాలినేని తెలిపారు. పవన్ ఆదేశాల మేరకు పని చేస్తానన్నారు. కూటమి నేతలతో కలిసి పని చేస్తానని, ఒంగోలులో అందరితో కలిసి ముందుకు వెళ్తానని చెప్పుకొచ్చారు. జగన్‌ను కలిసిన ప్రతిసారి ప్రజా సమస్యల గురించే మాట్లాడానని, 4





# అట్టహాసంగా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా ప్రమాణస్వీకారం

## జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు

## ఒంగోలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 19)
ఒంగోలు పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షునిగా షేక్ సైదా ప్రమాణస్వీకారం చేశారు. దానికి ముందు ఒంగోలు (తరువాయి 4లో...)



# బాలినేని వెంటే మా పయనం...!

## మాజీ డిఆర్‌యుసి మెంబర్ యం ఎన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 19)
ప్రకాశం జిల్లా టైగర్, మేమందరం ముద్దుగా పిలుచుకునే వాసన్నా ! ఏ పార్టీలో ఉన్నా కూడా ఆయన వెంటే మా పయనం అని మాజీ డిఆర్‌యుసి మెంబర్ ఎంఎన్ రెడ్డి (ముమ్మిడి నరసింహారెడ్డి) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యం ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రాజకీయాలను శాసించే నాయకుడిని పనిగట్టుకొని మరి లేనిపోని విమర్శలు చేయడం మీ స్థాయి కాదన్నారు. పేదల కోసం, తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత దాకా అయినా పోయే గొప్ప నేత బాలినేని శ్రీనివాసరెడ్డి అని తెలిపారు. ఆయన ఏ పార్టీలో ఉన్న కూడా ఆయన వెంట మాలాంటి నాయకులు, కార్యకర్తలు అందరూ నడుస్తామని, ఆయన మాట మాకు శిలాశాసనం అని తెలిపారు. కొంత మంది వ్యక్తులు ఆయన పై బురద జల్లడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని తెలిపారు.





# ఆక్రమణలు తొలగిస్తా..... అభివృద్ధి చేస్తా...





### మీడియా సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

### ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యత

### వార్డుల్లో ఏ సమస్య ఉన్నా స్థానిక నేతలకు చెప్పండి

### నేటి నుంచి శానిటేషన్ డ్రైవ్

### పది రోజుల్లో పొదిలిలో ఫైర్ స్టేషన్‌కు రూ.2.50 కోట్లు మంజూరు

### త్వరలో రూ.120 కోట్లతో ఇంటింటికి సాగర్ పైప్‌లైన్ నిర్మాణం చేపడతాం

### జగనన్న లేఅవుట్‌లో 2 ఎకరాలతో పార్క్ ఏర్పాటు

4

# అట్టహాసంగా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా ప్రమాణస్వీకారం






పట్టణం రంగారాయుడు చెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయి బాబా గుడి వద్ద నుండి గద్దలగుంటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకట కృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన గజ మాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పార్టీ ఆఫీసులో జరిగిన మీటింగులో మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి శ్రీ నర్రెడ్డి తులసి రెడ్డి గారు షేక్ సైదా చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా మాట్లాడుతూ తనకు ఇంత కీలక బాధ్యతకు అప్పచెప్పి పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తన మీద పెట్టిన బాధ్యతకు పూర్తిగా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నరెడ్డి తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పాల్గొన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిలాని ముఖ్యమంత్రిగా అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. దీని కోసం కాంగ్రెస్ శ్రేణులు అన్ని గ్రామ స్థాయి నుండి కష్టపడి రానున్న రోజుల్లో పనిచేయాలి అని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని కూటమి ప్రభుత్వం ఈ మొదటి 100 రోజులలోనే పూర్తిగా విఫలం అయ్యింది అని విమర్శించారు. వారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్ హామిలలో కేవలం ఒక్కటి మాత్రమే నేడు రాష్ట్రంలో అమలు అవుతుంది అని చెప్పారు. కూటమిలో ఇప్పటికే లుకలుకలు మొదలు అయ్యాయి అని, పవన్ కళ్యాణ్‌కు, నారా లోకేష్‌కి పొంతన కుదరట్లేదు అని, కూటమి త్వరలోనే కుప్పకూలబోతుంది అని తెలిపారు. వైసిపి పార్టీ కూడా పూర్తిగా బలహీన పడింది అని, ఆ పార్టీ నాయకులు అంతా ప్రత్యామ్నాయ నాయకత్వం కోసం చూస్తున్నారు అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకీ పూర్వ వైభవం రాబోతుంది అని అన్నారు. మస్తాన్ వలీ మాట్లాడుతూ కేంద్రంలో అలాగే రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుంది అని విమర్శించారు. రాహుల్ గాంధీ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో జరుగుతున్న అన్యాయాల పట్ల పోరాటం చేస్తుంది అని, ఎన్డీఏ కూటమి పెంచిపోసిస్తున్న హింసా రాజకీయాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది అని తెలియజేసారు. రాహుల్ గాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఎన్డీఏ కూటమి సభ్యుల బెదిరింపుకు రాహుల్ గాంధీ భయపడరు అని, కాంగ్రెస్ శ్రేణులు అన్ని ఆయన వెనుక ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి నరెడ్డి తులసి రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలి , రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం , ఒంగోలు నగర అధ్యక్షులు తుర్కపల్లి నాగలక్ష్మి , సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, రైతు సంఘం నాయకులు చుండూరు రంగారావు, సీపీఐ వెంకట రావు, మైనారిటీ సంఘం నాయకులు షేక్ రఫీ, లోక్ సత్తా పార్టీ నాయకులు రఫీ, చిలకలూరిపేట కాంగ్రెస్ నాయకులు రాధా కృష్ణ, ప్రకాశం జిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను , బొడ్డు సతీష్, ప్రసన్న రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, దరణాసి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు నాయాబ్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కైపు కృష్ణా రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రీహన్న భాను, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎక్స సర్వీస్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమల నాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సందర్శించిన కలెక్టర్ తమీమ్ అన్సారీయా




ఇస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ ఎదుర్కొంటున్న నిధుల కొరత గురించి మేనేజింగ్ కమిటీ తెలియచేయగా వెంటనే రెడ్ క్రాస్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహిస్తానని అలాగే మైనింగ్ చెస్ నుంచి, సిఎస్ఆర్ నిధులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సిఈఓ, సెక్రటరీ లోకేశ్వరరావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి రాఘువ, మేనేజింగ్ కమిటీ సభ్యులు, మెడికల్ ఆఫీసర్ కృష్ణ, ఏఓ సుధాకర్, శ్రీనివాస రావు , తదితరులు పాల్గొన్నారు.





## పదవులు ఆశించలేదు... స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నా...!!

తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలానే చేస్తే చాలా విషయాలు బయట పెడతానని వైసీపీ నేతల్ని హెచ్చరించారు. ఒంగోలులో టీడీపీ ఎమ్మెల్యేలు వాళ్ల కార్యకర్తలను ఎలా చూసుకుంటారో, జనసేన కార్యకర్తలను అలానే చూడాలని బాలినేని కోరారు. ఏమైనా తేడా వస్తే అధిష్టానంతో చెప్తానన్నారు. వైఎస్సార్ కోసమే వైసీపీలో అవమానాలు భరించానని, చాలా సార్లు ఏడ్చానని, కళ్ళల్లో నీళ్ళు ఇంకిపోయాయని బాలినేని గుర్తుచేసుకున్నారు. ఇంత ఘోరంగా ఓడిపోయినా వైసీపీలో మళ్ళీ అదే కోటరీ నడుస్తుందన్నారు. కోటరీ విషయంలో వైసీపీలో ఎలాంటి మార్పు రాలేదన్నారు.

## సిఎం చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ





కాన్వాయ్ రూట్, చుట్టు ఉన్న ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, పార్కింగ్ ఏరియా, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, సీఎం పర్యటన నిమిత్తం పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్, ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్‌రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్, తాలూకా సిఐ అజయ్ కుమార్, టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఎస్ఐలు, తదితరులు ఉన్నారు.

# ఆక్రమణలు తొలగిస్తా..... అభివృద్ధి చేస్తా....




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 19)**

పొదిలి పట్టణంలో ప్రధానంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు త్వరలోనే ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్ ఎఈ, టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి పని చేస్తుందన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అదోగతి పాలయ్యిందన్నారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలో తన తొలి ప్రాధాన్యత ప్రజా సమస్యల పరిష్కారమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, శానిటేషన్ సమస్యల పరిష్కరించేందుకు నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నగరపంచాయతీ అధికారులను ఆదేశించామన్నారు. వార్డుల్లో సమస్యలను ప్రజలు స్థానిక కూటమి శ్రేణులకు తెలియజేస్తే సదరు సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడతారన్నారు. నీటి ట్యాంకర్ల విషయంలో, ప్రజా సమస్యల పరిష్కార విషయంలో విష ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. గత వైసీపీ పాలనలో కొందరు భూతాలు ప్రజలను ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. విజయవాడ బ్యారేజీలోకి ఎలగైతే బోట్లను వదిలారో అలాగే పొదిలి పట్టణంలో ఆ భూతాలు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అలాంటి రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రజలు సంయమనం పాటించి ప్రజలు ఏ సమస్యను అయితే ఎదుర్కొంటున్నారో ఆ సమస్యలను మా కూటమి శ్రేణుల దృష్టికి తీసుకురావాలన్నారు. పట్టణంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ కారణంగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా రోడ్డు కిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగిస్తామన్నారు.

ఆక్రమణల తొలగింపులో ప్రజలందరూ తమకు సహకరించాలన్నారు. ఆక్రమించిన వారు ఎంతటి వారైనా సరే ఆక్రమణలు కూల్చి అభివృద్ధి చేస్తానన్నారు. డ్రైనేజీల పైన కట్టిన నిర్మాణాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను కట్టుదిట్టం చేస్తామన్నారు. పొదిలి పట్టణ ప్రజలకు ముఖ్యమైన పనులుగా ఉన్న ఫైర్ స్టేషన్‌ను త్వరలోనే రూ.2.50 కోట్లతో మంజూరు జరగనుందన్నారు. అదే విధంగా మంచినీటి సమస్య పరిష్కరించేందుకు రూ.120 కోట్లతో ఇంటింటికి సాగర్ పైప్‌లైను ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పట్టణ ప్రజలు ఆహ్లాదంగా గడిపేందుకు జగనన్న లే అవుట్ వద్ద 2 ఎకరాల్లో పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ ఆ పార్కును వినియోగించుకునే విధంగా చూస్తామన్నారు. స్థానిక పెద్ద బస్టాండ్ సెంటరల్ గత వైసీపీ ప్రభుత్వంలో కూలదోసిన శులభ కాంప్లెక్స్ తిరిగి నిర్మించి కూల్చిన వారి పై చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. త్వరలోనే కూల్చిన చోటే శులభ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసి ప్రజల అసౌకర్యాన్ని తీర్చాలని అధికారులు, నాయకులకు సూచించారు. ఏది ఏమైనా పొదిలి నగర పంచాయతీని సుందర నగరంగా తీర్చిదిద్దుతామని అందుకు ప్రజలు కూడా కొంత మేర సహకరించాలని ఆయన అభ్యర్థించారు. తొలుత స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో నూతనంగా పొదిలి డిపోకు కేటాయించిన రెండు సూపర్ లగ్జరీ బస్సులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వయంగా బస్సు నడిపి అటు ప్రజలను, ఇటు కూటమి శ్రేణులను ఉత్తేజపరిచారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు, పొదిలి డిపో మేనేజర్ సుందర్‌రావు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, మెహరున్నీసా, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామరెడ్డి, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, ఉలవా గోపి, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం భాష, సీనియర్ నాయకులు బెల్లంకొండ విద్యాసంస్థల డైరక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, సామి రాజా, యాసీన్, సురేష్, ముల్లా రబ్బాని, షేక్ కాలేషా, కిరణ్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమంలో మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి



### చిన్నారి ట్రీట్‌మెంట్‌కు ఆర్థిక సాయం
### అధికారుల అలసత్వంపై ఫిర్యాదులు, చర్యలకు వినతులు
### గ్రీవెన్స్‌కు పోటెత్తిన అర్జీదారులు
### వినతులు స్వీకరించి పరిష్కారం చూపిన నేతలు





**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 19)**

నాలుగు సంవత్సరాలు ఉన్న తన పాపకు చిన్నమెదడు ఎదుగుదల లేదని.. కూర్చోవడం, నడవడం, మాట్లాడటం లేదని.. ట్రీట్ మెంట్ కు హైదరాబాద్ తీసుకెళ్లమని చెబుతున్నారని.. ఇప్పటికే పాప ట్రీట్ మెంట్ కోసం లక్షల రూపాయలు ఖర్చుచేశామని, ఇక తమ వద్ద డబ్బులు లేవని, తమను ఆదుకొని పాప ట్రీట్‌మెంట్‌కు సాయం చేయాలని తిరుపతి జిల్లా నాయుడు పేటకు చెందిన బి.రంజిత్ నేడు టీడీపీ కేంద్రకార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అభ్యర్థించగా.. పాప పరిస్థితికి చలించిపోయిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే వారికి రూ.20,000ల ఆర్థిక సాయం అందించారు. మెరుగైన ట్రీట్ మెంట్ అందించేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారుల నుండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు అర్జీలు స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్నం మండలం కొండపల్లికి చెందిన తలారి రంగారావు విజ్ఞప్తి చేస్తూ.. తాను మాల కులంకు చెందిన వాడనని.. 2018 లో టాటా హిటాచీ ఎక్స్కవేటర్‌ను కొనుగోలు చేసి వైసీపీ నాయకుడు జి. కొండూరు ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, వేములకొండ సాంబశివరావులకు నెలకు రూ. 1,40,000 చొప్పున అద్దెకు నిమిత్తం వారికి ఇవ్వడం జరిగిందని.. 2022 ఫిబ్రవరి తరువాత అద్దె చెల్లించకుండా.. వెళ్లి అడిగితే అద్దె చెల్లించేది లేదు.. బండి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని మాల, మాదిగ నాకొడుకులంటూ తిడుతూ భయపెడుతున్నారని నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. వారి నుండి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన చుంటు సీతమ్మ విజ్ఞప్తి చేస్తూ.. భూమిని ఆన్‌లైన్ ఎక్కించకుండా అధికారులు తాత్సారం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మండల కార్యాలయానికి వెళితే సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించామని తప్పుడు మెసేజ్‌లు పంపుతున్నారని.. అట్టి అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్‌లో వేడుకున్నారు. యునైటెడ్ ఎలక్ట్రసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు నేడు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విజ్ఞప్తి చేస్తూ.. గతంలో అనేక సంవత్సరాలు వాచ్‌మెన్ వార్డులుగా పనిచేస్తూ.. ఐటిఐ అర్హత ఉన్నవారిని షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలన్న కోర్టు ఆదేశాలమేరకు తాము స్కిల్ ఆపరేటర్లుగా నియమింపబడ్డామని.. కాని స్కిల్ వర్కర్లకు ఇస్తున్న వేతనం కాకుండా సదరు వాచ్ మెన్ కు ఇస్తున్న జీతం కంటే తక్కువ వేతనం ఇస్తున్నారని మొరపెట్టుకున్నారు. తమకు స్కిల్ ఆపరేటర్లకు అందే జీతం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి చెందిన మాలేపాటి రవీంద్ర విజ్ఞప్తి చేస్తూ.. తమ సొంత మండలంలో వైసీపీ పార్టీకి చెందిన వారిని స్థానిక ఎమ్మెల్యే తన వర్గంగా చేర్చుకుని టీడీపీని రెండు వర్గాలుగా చీల్చి అటు పార్టీకి ఇటు తమకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని, ఆయన వ్యవహార శైలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పార్టీకోసం అహర్నిశలు కష్టపడి నేడు నిస్సహాయ స్థితిలో ఉన్నామని. నేడు గ్రీవెన్స్ లో నేతల ముందు వాపోయారు. 42 సంవత్సరాలుగా టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఏలూరు జిల్లా నిడమ్మర్రు మండలం ఆమదాలపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో తమ భూమి 4.55 సెంట్లు ముదునూరి గోపాలకృష్ణంరాజు వారి కుమార్తె దివ్య కబ్జా చేశారని.. దీనిపై కోర్టుకు వెళ్లగా ఆ భూమి మాకే అప్పగించమని.. వారిని ఖాళీ చేయించాలన్నదని.. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఓగిరాల మహేష్ బాబు నేడు గ్రీవెన్స్‌లో తన ఆవేదనను వ్యక్తం చేశాడు. వారిని ఖాళీ చేయించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ట్రాన్స్ ఫార్మర్, కరెంట్ స్థంభాలు, సర్వీస్ నెంబర్ కోసం 16 సంత్సరాల నుంచి తిరుగుతున్నానని.. ఎందరో అధికారులు మారుతున్నారు కాని తనకు మాత్రం పనులు జరగడంలేదని.. తిరగ్గా తిరగ్గా.. ట్రాన్స్ ఫార్మర్, లైన్ బిగించారు కని సర్వీస్ నెంబర్ ఇవ్వలేదని.. సర్వీస్ నెంబర్ ఇప్పించి న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటికి అట్లూరి, వేణుగోపాల్, అటలూరి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. విజయనగరం జల్లా నెల్లిమర్ల మండలం మధుపాడ గ్రామానికి చెందిన ఎన్. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెంబర్ 1 లో గల 8.13 సెంట్ల భూమిలో 1.30 సెంట్లను బీసీ కాలనీకి కేటాయించగా.. మిగతా భూమిని 22ఏ లో పెట్టారని.. దాంతో క్రయ, విక్రయాలు ఆగిపోయి ఇబ్బందులు పడుతున్నామని దయ చేసి సమస్యను పరిష్కరించాలని నేడు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ కు చెందిన ఎన్. రమాదేవి విజ్ఞప్తి చేస్తూ.. వారికి నంద్యాల టౌన్ లో వారసత్వంగా వచ్చిన నాలుగు సెంట్ల స్థలం ఉందని దాన్ని కొట్టేసేందుకు కె.నారాయణరెడ్డి ప్రయత్నించగా.. కోర్టు రామాదేవికే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని దాన్ని కొట్టేసేందుకు యత్నించిన వ్యక్తి చనిపోవడంతో జి. గణేష్ అనే మరో వ్యక్తి స్థలాన్ని కబ్జా చేసి సెటిల్ మెంట్ కు రమ్మని బెదిరిస్తున్నాడని నేడు ఆమె గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. 2018 డీఎస్సీ పిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ స్పోర్ట్స్ కోటాలో జిల్లా విద్యాశాఖ, గౌరవ కలెక్టర్ ధృవీకరించిన మెరిట్‌లిస్ట్‌లో మొదటి ప్లేస్‌లో ఉన్న తనకు ఆపాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చి 4 రోజులు పాఠశాలకు వెళ్లి ఉద్యోగం నిర్వహించిన తరువాత కూడా తనను ఆపీ అక్రమంగా ఈ.మహేష్ అనే వ్యక్తికి ఉద్యోగం ఇచ్చారని.. ఈ అక్రమానికి పాల్పడిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె. సురేష్ కుమార్ బంధు ప్రీతితో ఈ పని చేశారని ఈ అక్రమ నియామకంపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజవర్గం, కంబదూరు మండలం కూరాకుల పల్లి గ్రామానికి చెందిన గాజుల పుష్పవతి నేడు గ్రీవెన్స్ లో వేడుకున్నారు. నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలోని కోవూరు కోఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు 230 మంది విజ్ఞప్తి చేస్తూ.. తాము షుగర్ ఫ్యాక్టరీ నందు కన్సాలిడేట్ ఎన్. ఎం. ఆర్ లుగా గత 40 సంవత్సరాలుగా పనిచేసి ఉన్నామని..

యాజమాన్యం ఫ్యాక్టరీని 2013 లో మూసి వేశారని.. కాని తమకు రావాల్సిన బకాయిలు ఇంకా ఇవ్వలేదని... తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని వారు అభ్యర్థించారు. వీటితో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి లైట్ల కోసం పలు అర్జీలు అందగా.. సీఎంఆర్ఎఫ్ అందించి ఆదుకోవాలని పలువురు నేతలను వేడుకున్నారు. మరికొందరు అధికారులు బదిలీల కోసం అభ్యర్థించగా.. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు వినతులు అందించారు. అర్జీలు స్వీకరించిన నేతలు కలెక్టర్, ఎస్పీలతో పాటు సంబంధిత మండల అధికారులకూ ఫోన్లు చేసి సమస్యలను వివరించి పరిష్కరించాలని తెలిపారు.

## ఘనంగా పౌష్టికహార మాసోత్సవాలు

### కొండపి ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత





**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 19)**

మండలంలోని గుండ్లసముద్రం ఎస్సీ 2 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా జరిగాయని కొండేపి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత అన్నారు, గురువారం జరిగిన మసోత్సవాల్లో తల్లులతో సిడిపిఓ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తయారు చేసే విధానం గురించి వివరించారు, మర్రిపూడి సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాలను తయారు చేశారని వాటన్నిటిని స్వయంగా పరిశీలించి అంగన్వాడి వర్కర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుచరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ కుమారి మర్రిపూడి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్, తల్లులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు అందరూ నవధాన్యాలతో తయారుచేసిన పోషణ అభియాన్ సింబల్ అందరినీ ఆకట్టుకుంది.

## పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 19)**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, పి. ఎమ్ సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఈ శ్రమ్, పోస్టల్ భీమా తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబానికి చేదోడుగా ఉండాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.ఐ ప్రదీప్, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,ఎ.ఈ కోటేశ్వరరావు,హెల్త్ ఇన్స్పెక్టర్ చిన్నకేశవులు, శానిటరీ సెక్రటరీలు రమణారెడ్డి, పవన్, రాజశేఖర్, మాల కొండయ్య ప్రసాద్ రెడ్డి నాగలక్ష్మి ,మెప్మా సి.ఎమ్.ఎమ్ రఘు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, పురపాలక సంఘం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన పీసీపల్లి ఎస్ఐ కోటయ్య



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 19)**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని పి.సి.పల్లి నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన జి కోటయ్య మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## ఇందిరా ప్రియదర్శిని "లా" కళాశాలలో రక్తదాన శిబిరం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సం పురస్కరించుకుని ఒంగోలు నగరం నందు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరా ప్రియదర్శిని "లా" కళాశాల నందు బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు పువ్వాడి దామోదర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింహ రావు ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ శ్రీధర్ రావు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన మన శరీరంలో కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయని మంచి ఆరోగ్యం మనకు లభిస్తుందని తెలియజేశారు. రక్త దానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు పువ్వాడి దామోదర్ , డాక్టర్ సెల్ కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింహరావు, జిల్లా ఇన్చార్జి రవి శంకర్,బాపట్ల జిల్లా ఇన్చార్జి కృష్ణా రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, తానికొండ సురేష్ , నాయక్, దనిశెట్టి రాము, శ్రీనివాసరావు, రామకృష్ణ, బత్తిన మహే, సత్యవతి, లక్ష్మి, బిజెపి నాయకులు భారతీయ జనతా యువమోర్చా నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## మంత్రి పొంగూరు నారాయణ వెంట టిడిపిలోకి కర్తం

### నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిన 14వ డివిజన్ కార్పొరేటర్ ప్రతాప్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 19)**

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నెల్లూరు నగర 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తమ్ ప్రతాపరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో కర్తం టిడిపిలో చేరారు. ప్రతాప్ రెడ్డికి నారా లోకేష్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు నెల్లూరు నగరంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని లోకేష్ సూచించారు విజినరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నారా లోకేష్, డాక్టర్ పొంగూరు నారాయణ సహాయ సహకారాలతో ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన డివిజన్ పరిధిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, స్థానిక ప్రజలు తనని ఎంతగానో ఆదరించారని, డివిజన్ ప్రజల ఆమోదంతో తాను ప్రజలకు మరింత చేరువై మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు మంచి అవకాశం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ముఖ్య నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి పట్టాభి రెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జమిలి ఎన్నికలు నష్టదాయకం
# టిడిపి, వైసిపి తమవైకిరి వెల్లడించాలి




## వంద రోజుల పాలన మాటలకూ ఆచరణకూ పొంతనలేదు
## తిరుమల లడ్డు విషయంలో చంద్రబాబు అలా మాట్లాడటం సరికాదు
## విశాక ఉక్కును సెయిల్‌కు అప్పగించాలి
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)**

జమిలి ఎన్నికలు దేశానికి, ప్రజలకు నష్టదాయకమని సిపిఎం రాష్ట్రకార్యదర్శి విశ్రీనివాసరావు చెప్పారు. గురువారం ఉదయం ఒంగోలు సుందరయ్యభవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రివర్గం జమిలీ ఎన్నికల విధానాన్ని ఆమోదించిందని, ఇది దేశంలోని ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అనే నినాదంతో ముందుకుతెచ్చారని, అది రానురాను ఒకే దేశం ఒకే నేత మోడి అన్నట్లుగా మార్చుతారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ నియంతగా మారి అణగదొక్కడానికే మార్గం ఎంచుకున్నారన్నారు. దేశంలో విభిన్న జాతులు, కులాలు, మతాలున్నందునే ఫెడరల్ వ్యవస్థను తెచ్చారన్నారు. రాష్ట్రాల్లో ఒకవేళ ప్రభుత్వాలు కూలినా అక్కడ వెంటనే ఎన్నికలు జరిపే పరిస్థితి ఉండబోదన్నారు. మోడి తన వైఫల్యాను కప్పిపుచ్చుకునేందుకు జమిలీ ఎన్నికలను తెరమీదకు తెచ్చారన్నారు. 2047 నాటికి వికసితభారతం సాధించాలంటే ఈ ఎన్నికలు కావాలని చెబుతున్నారని, ఇది సరికాదన్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం పోతుందని చెప్పారని, ఇప్పుడు ఎన్నికల్లో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టారో తెలియదా? అని ప్రశ్నించారు. కాశ్మీర్లో 360నిబంధన ఎత్తేస్తే ఉ గ్రవాదం పోతుందని చెప్పారని, ఇప్పుడు నిజంగా పోయిందా? అన్నారు. జనాన్ని మోసం చేయడంలో దిట్ట అన్నారు. ఐదేళ్లలో నిరుద్యోగం, ధరలు పెరిగాయని, వాటిని నియంత్రించారా? అని ప్రశ్నించారు. కనీసం పెట్రోలు ధరలు కొంత కాలం పెంచకుండా ఉంటామనే ప్రకటన కూడా చేయలేని దుస్థితిలో కేంద్రం ఉందన్నారు. నష్టదాయకమైన జమిలి ఎన్నికలపై రాష్ట్రంలోని తెలుగుదేశం, వైసిపి తన వైకిరిని వెల్లడించాలని డిమాండు చేశారు. జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయపార్టీల మనుగడకు నష్టం జరుగుతుందని తెలిసినా మోడి భయంతో ఈరెండుపార్టీలూ మౌనంగా ఉన్నాయన్నారు. వాస్తవానికి దేశంలోబిజేపి, జేడియు తప్ప ఎవరూ అంగీకరించడంలేదన్నారు. 50శాతానికిపైగా జనాభాకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాయని గుర్తుచేశారు. దామాషా ఎన్నికల విధానమే ప్రత్యామ్నాయమన్నారు. ప్రజలు, పార్టీలు వ్యతిరేకించాలని కోరారు. ఇక రాష్ట్రంలో వందరోజులపాలన పూర్తయిందన్నారు. మాటలకు తగ్గట్లుగా పాలనలేదన్నారు. సూపర్సిక్స్ పథకాలు ఇంత వరకూ అమలులోకి రాలేదన్నారు, పింఛన్లు పెంపు తప్పమిగతావేవీ అమలులో లేవన్నారు. పోలీసులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగులు వైకిరిలో మార్పులేదన్నారు. ఇచ్చిన హామీలు వేగంగా అమలు చేసేదిశగా అడుగులు లేవన్నారు. వరదల్లో సిఎం చంద్రబాబు కష్టపడ్డారని, అయితే సాయం అందించే విషయంలోనూ ఇదే తీరు కనిపించాలన్నారు. పంటలకు పరిహారం తక్కువగా ఉందన్నారు. ఆదుకునే విషయంలో ఆచరణ ఉ ండాలన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పునరుద్ధరణ జరగలేదన్నారు. మద్యం విషయంలో క్వార్టరు రూ.99 నిర్ణయించారని, అంటే మద్యం ఎక్కువగా తాగించాలనా? అని ప్రశ్నించారు. మహిళలపై గౌరవంతో కనీసం వారానికి ఒక రోజు మద్యం అమ్మకాలపై విరామం ప్రకటించాలన్నారు. ఇసుక విధానం కూడా ప్రక్షాళన కాలేదన్నారు. రాజకీయ వ్యవస్థకు లాభసాటిగామారిన ఇసుకను వారి నుంచి తప్పించడం కూడా ప్రభుత్వానికి సవాలుగానే ఉందన్నారు. ఇక గ్రీన్ ఎనర్జీ పేరుతో నీరు, భూములను అదానికి అప్పగించే ప్రక్రియ నడుస్తోందన్నారు. నీటి వనరులు, అడవులు, గిరిజన ప్రాంతాలు ఆదానికి అప్పగించే చర్యలు జరుగుతున్నాయన్నారు. దీనిపై సమగ్రవైకిరి తీసుకోవాలని కోరారు. అన్నిపార్టీలతో చర్చించాని కోరారు.

మోడి విధానాలకు వైసిపి వంతపాడినందునే ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఈ పరిస్థితి తెలుగుదేశం తెచ్చుకోకుండా చూసుకోవాలని హితవు పలికారు. రాబోయే వందరోజుల్లో పాలనతో ప్రజల్లో విశ్వాసం కల్పించాలన్నారు. తిరుమల లడ్డు విషయంలో చంద్రబాబు అలా మాట్లాడటం సరికాదన్నారు. లడ్డుకు జంతువుల కొవ్వు వినియోగించారని చెప్పడం ఏమిటన్నారు. నెయ్యి కూడా జంతువు కొవ్వే కదా? అని అన్నారు. లౌకికవాదిగా ఉన్న చంద్రబాబు మత రంగు పులిమేలా మాట్లాడటం మంచిదికాదన్నారు. ద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. లడ్డులో నాణ్యతలేకుంటే దానిపై ఏమైనా చర్యలు తీసుకోవచ్చన్నారు. విశాక స్టీల్ ప్లాంటు విషయంపై మాట్లాడుతూ ప్రవేటీకరణ చేయబోమని చెబుతున్నారన్నారు. ఏదేమైనా విశాక స్టీలు సమర్ధవంతంగా నడవాలంటే సెయిల్కు అప్పగించాలని చెప్పారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎస్ కేమాబు, జీవీకికొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటిశ్రీనివాసరావు, ఊసా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వడ్లమూడి సుబ్బయ్య కుటుంబానికి కొండ్రెడ్డి పరామర్శ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 19)**

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన వైసీపీ కార్యకర్త వడ్లమూడి సుబ్బయ్య కుటుంబ సభ్యులను నెల్లూరు పార్లమెంట్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పరామర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం 24వ డివిజన్లోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో వడ్లమడి సుబ్బయ్య కురుమారులైన వడ్లమూడి పెంచలయ్య, నాగరాజులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వడ్లమూడి సుబ్బయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో 24వ డివిజన్ వైసీపీ ఇన్‌చార్జి ఉడత మురళి యాదవ్, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడి కుమారి, గడి నాగరాజు, చింతకుంట వెంకయ్య, చింతకుంట వెంకట రమణయ్య, కండ్ల సుబ్బయ్య తదితరులతోపాటు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన మోటార్ సైకిల్ కిందపడి వ్యక్తి మృతి
### మర్రిపూడి-వల్లయపాలెం రోడ్డులో ఘటన



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 19)**

మర్రిపూడి గ్రామానికి ఉత్తరం వైపున రాళ్లగుట్ట మధ్యలో ఆదిమూలం సుదీర్ -చిన్నరాజు(27) చింతగుంట గ్రామం, కొనకనమిట్ల మండలం, మృతుడు చింతగుంట గ్రామం గుర్తించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కొనకనమిట్ల మండలం, మృతుడీ అత్త గ్రామం వల్లయపాలెం సుమారు 5 రోజుల క్రిందట తన భార్యతో కలిసి అత్త గారి గ్రామానికి ఈ నెల 18వ తేదీన పొదిలి బాపిస్టు పాలెం నందు మృతుడి స్నేహితుడు పెళ్లి ఉన్నదని, సుమారు మధ్యాహ్నం 01.00 గంటలకు వల్లయపాలెం నుండి మోటార్ సైకిలును వేసుకొని పోయినట్లుగా, సాయత్రం 06.30 గంటలకు మృతుడు తన భార్యకు ఫోన్ చేసి తన కూతురికి న్యూడీల్స్ తీసుకొని రావాలిన అని అడగగా మృతుడి భార్య వద్దని చెప్పి ఇంటికిరమని చెప్పినట్లు, అ తరువాత రాత్రి 08.00 గంటలు అయిన ఇంటికి రాకపోడంతో తన అత్త గారికీ ఫోన్ చేసి అడగగా ఇక్కడికి రాలేదని చెప్పారు. మృతుడి భార్య, మామ, బావ మరికొందరు మర్రిపూడి మందు షాప్‌ల వద్ద , రెస్టారెంటుల వద్ద వెతకగా ఎక్కడా కనిపిచలేదు. ఈ నెల 19వతేదీ 05.00 గంటలకు మర్రిపూడి గ్రామనికి చేద్దిన వ్యకి మర్రిపూడి -వల్లయపాలెం రోడ్ లో మర్రిపూడి గ్రామానికి ఉత్తరం వైపున రాళ్లగుట్ట మధ్య లో ఎవరో మగ వ్యక్తి శవం ఉందని, అంతట మృతుడి భార్య, మామ, బావ మరికొందరు అక్కడికి వెళ్లి చూడగా ఫిర్యాది భర్త అని తెలిసింది. అంతట మృతుడి భార్య, మృతుడు నడుపుతున్న మోటార్ సైకిలును అతివేగంగా నడపడము వలన మోటార్ సైకిలును కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఉన్న మట్టి గుట్టను ఎక్కించడంతో తన భర్త ఎగిరి రాళ్ల మధ్యలో పడటంతో బలమైన గాయాలై మరణిచినట్లు భార్య తెలిపారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన పశ్చిమ ప్రకాశం జిల్లా అభివృద్ధి, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుట

### మార్కాపురం మెడికల్ కాలేజి నిర్మాణం, జిల్లాలో దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, కనిగిరి నిమ్స్ పూర్తికి సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి
### బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 19)**

భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర ఐటీ కన్వీనర్, విజయవాడ జిల్లా ఇన్చార్జి జీవి రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లాలో జరుగుతున్న పరిణామాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రకాశం జిల్లాను కేంద్ర ప్రభుత్వం వెనకబడిన జిల్లాగా ప్రకటించే విధంగా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రకాశం జిల్లా ఏర్పడినప్పటి నుంచి పశ్చిమ ప్రకాశం వెనుకబడి ఉండటానికి గల కారణాలు తెలియజేస్తూ, జిల్లా వెనుకబాటు తనం నుండి పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేయాలంటే వైద్య, విద్యారంగంలో అభివృద్ధి సాధించడానికి మీ సహకారం అవసరమని అలానే. ప్రకాశం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల ప్రజలు విద్యా, వైద్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరు, ఒంగోలు ప్రాంతాలకు వెళ్లాల్సిందే.ప్రధానంగా వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మార్కాపురం లోని రాయవరం వద్ద దాదాపు 50 ఎకరాల స్థలాన్ని సేకరించి వైద్య కళాశాల, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం 500 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించింది.కానీ దీనిపై అనేక వ్యతిరేక శక్తులు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు కావున మెడికల్ కాలేజీ నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి, 2025 విద్యా సంవత్సరం నుండి క్లాసులను ప్రారంభించి మా ప్రాంత అభివృద్ధికి సహకరించండి అని అలానే వెలిగొండ ప్రాజెక్టుని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వెలుగొండ ప్రాజెక్టుకు త్వరితగతిన పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.అలానే జిల్లాలో దొనకొండ ఇండస్ట్రియల్ క్యారిడర్ మరియు కనిగిరిలో నిమ్స్‌కి సహకరించి జిల్లాలోని యువతకి ఉపాధి కల్పించి వలసలను అరికట్టాలని మంత్రి ని జీవీ రెడ్డి కోరారు. అలానే కూటమిలో భాగంగా జిల్లాలో జరుగుతున్న పరిణామాలను అడిగి తెలుసుకుని, అలానే అందరితో కలిసి పార్టీనీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి సూచించారు అని జివి రెడ్డి తెలియజేశారు.

## మెప్మా అర్బన్ మార్కెట్‌ను సందర్శించిన కమిషనర్ కె వెంకటేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)**

ఒంగోలు నగరంలో కొత్త కూరగాయల మార్కెట్ దగ్గరలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె. వెంకటేశ్వరరావు ఈ రోజు మెప్మా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌తో కలిసి సందర్శించారు. మెప్మా మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకునేందుకు ప్రతినెలా రేపుతూ చేయబడిన వెదికే ఈ అర్బన్ మార్కెట్. ఈ అర్బన్ మార్కెట్ ద్వారా ప్రతి నెల వారి ఉత్పత్తులను ఈ స్టాల్స్ ద్వారా అమ్ముకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించారు. ఈ ఒక్కరోజే ఒక లక్ష నలభై వేలా రూపాయలు అమ్మకాలు జరిగినవి, ఒంగోలు ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన వస్తువులు ఈ అర్బన్ మార్కెట్ ద్వారా అందించారు. కమీషనర్ గుర్రు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు వ్యాపారాలు చేసే వారికీ బిజినెస్ కాంప్లెక్స్ ని నిర్మించి మహిళలకు ఇచ్చుటకు ఎమ్మెల్యేలతో మాట్లాడి వారి చొరవతో నిర్మించి మహిళా వ్యాపారులకు ఇవ్వగలం అని సూచించారు. ఈ కార్యక్రమంలో, కమీషనర్‌తో పాటు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవి కుమార్ , మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కొండయ్య , మెప్మా ఆర్పీలు, సీవోలు, సభ్యులు పాల్గొన్నారు.

## 23న బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాధే గెస్ట్ ఇన్‌లో సమావేశం
### సమావేశానికి ప్రతి ఒక్క బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని పిలుపు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 19)**

ఈ నెల 23వ తేదీన నెల్లూరు పట్టణంలో రాదే గెస్ట్ ఇన్‌లో సమావేశం నిర్వహించబడుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు పుష్పాంజలి మాట్లాడారు. గురువారం నెల్లూరు పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23న బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో బీసీల సమస్య దేశవ్యాప్తంగా తలంచి ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ కుల జన న రౌండ్ టేబుల్‌లో సమావేశం భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నగరంలోని ముత్తుకూరు రాదే గెస్ట్ ఇన్ నందు బిసి కుల జనగణ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఎస్పీగా పనిచేసే, ఆంధ్రప్రదేశ్ డీజీపీగా రిటైర్డ్ అయిన జె. పూర్ణచంద్రరావు పాల్గొంటారని, ఆయనతో పాటు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి. పరంజ్యోతి, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాన్షిరాం వర్ధంతి సందర్భంగా విజయవాడ నగరంలోని అలంకార్ సెంటర్ ధర్నా సౌకు నందు అక్టోబర్ 9న బుధవారం ఉదయం 11 గంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులజన నిర్వహించాలని కోరుతూ మహ జర్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని ఆ జరుగుతున్న కార్యక్రమానికి బీసీ సోదరులు, మేధావులు, ఉద్యమ కార్యకర్తలు, ప్రజాసామిక వాదులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## కొమరోలు నూతన ఎస్ఐగా వెంకటేశ్వర నాయక్




**(షణ్ముఖ వెలుగు, కొమరోలు, సెప్టెంబర్ 19)**

కొమరోలు నూతన ఎస్ఐగా వెంకటేశ్వర నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఎస్ఐకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. మండల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు.

## స్వచ్ఛత హి సేవ ప్రోగ్రాం ర్యాలీ



**(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, సెప్టెంబర్ 19)**

స్వచ్ఛత హీ సేవా ప్రోగ్రాంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని రాంప్రసాద్ అన్నారు. రోడ్లమీద చెత్తాచెదారం ప్రజలు సహకరించాలని ఆయన కోరారు, వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ఆయన కోరారు, దోమల నివారణకు గ్రామపంచాయతీ చర్యలు చేపడుతుందన్నారు. డెంగీ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈరోజు సిఎస్పురం గ్రామపంచాయతీ స్కూల్ నందు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఎస్ వెంకట్రామిరెడ్డి తోట శ్రీనివాసులు సచివాలయం సిబ్బంది బి సురేష్ వాణి బాల నారాయణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిస్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా సచివాలయం సిబ్బంది మరియు స్కూల్ టీచర్లు మరియు విద్యార్థుల తో కలిసి గ్రామం లో ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు పరిశు భ్రత పర్యావరణ పరిరక్షణ గురించి తెలియచేస్తూ.. మురికి కాలువ దగ్గరా బ్లీచింగ్ పౌడర్ ను చల్లించటం జరిగింది.



## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 19)
గిద్దలూరు పట్టణంలోని గణేష్ నగర్‌లో వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణ ప్రజలకు తోట శేషగిరిరావు గగారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలకు అన్నదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే సతీమణికి కమిటీ సభ్యులు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 5వేల మంది ప్రజలు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య, పందిళ్లపల్లి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, మద్దిలేటి, రామయ్య, మహేంద్ర, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 19)
స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా హనుమంతునిపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మ్యాప్స్ మై ఇండియాను ఉపయోగించి చెత్త దిబ్బలను గుర్తించి వాటిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా మండల వ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. పరిశుభ్రమైన, స్వచ్ఛమైన గ్రామాలు లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొని తమ విధిగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త చెదారం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి సర్పంచి కత్తి రాజారావు మరియు జీవీ కృష్ణారావు పంచాయతీ కార్యదర్శి వీరబ్రహ్మం మరియు సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది అనంతరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పై పరిశీలన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)
బండ్లమిట్ట ఏరియాలోని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ నందు స్థానిక టిడిపి నాయకులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం, వాటి ఏర్పాట్లపై , విద్యార్థులకు సరైన ఆహారం రోజూ ఏం పెడుతున్నారని , అలానే విద్యార్థులకు సరైన ఆహారం అందేలా చూడాలని కోరుతూ మర్యాద పూర్వకంగా స్కూల్ ప్రిన్సిపాల్ మేడం కృష్ణ కుమారిని కలిసి మధ్యాహ్న భోజన సదుపాయాలు పలు అంశాలపై చర్చించి , పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ అధ్యక్షులు , ఒంగోలు పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , 24వ డివిజన్ టిడిపి నాయకురాలు ఈవీఎస్ లక్ష్మి, టిడిపి నేతలు పాల్గొనడం జరిగింది.

## ముద్దాయిలను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 19)
కర్రల సమరాన్ని పెద్దారవీడు మండలం తలపించిన రాజంపల్లి పొలం ఘర్షణలో ఐదుగురికి గాయాలైన విషయం అందరికీ తెలిసిందే. దీనిపైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి , యర్రగొండపాలెం సిఐ పర్యవేక్షణలో పెద్దారవీడు ఎస్ఐ, తన సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయిలను ఈ నెల 18వ తేదీన అరెస్టు చేసి, బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

# 100 రోజుల పాలన 100 అభివృద్ధి సంక్షేమాలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 19)
ఈ నెల 19వ తేదీ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసి 100 రోజులైన సందర్భంగా మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంస ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఇమాంసా ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణ రెడ్డి సారధ్యంలో 100 అభివృద్ధి - సంక్షేమ పథకాలతో దూసుకెళుతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు విజయవాడ వరదల సందర్భంగా 75 సంవత్సరాల వయస్సును లెక్కచేయకుండా నిద్రాహారాలు మాని బురదలలో తిరుగుతూ... వరద బాధితులకు 25 కేజీల బియ్యం, రెండు కేజీల కందిపప్పు, ఒక కేజీ పంచదార, అవసర వస్తువులు పంపిణీ చేసి, దెబ్బతిన్న గృహాలకు 25 వేల రూపాయలు, నష్టపరిహారం అందించి అండగా నిలబడిన మహోన్నత వ్యక్తి శ్రీ చంద్రబాబు నాయుడు గారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి 100 అన్న క్యాంటీన్లు, పేదల పెన్షన్ 4 వేలకు పెంపు, రాజధాని అమరావతికి 15 వేల కోట్లు, ఆంధ్రుల జీవనాడి పోలవరానికి 12,500 కోట్లు కేటాయించారన్నారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సారధ్యంలో 1452 కోట్ల రూపాయలు కేటాయించి ఆగస్టు 23వ తేదీన 13326 గ్రామపంచాయతీలకు ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించి 4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేసి వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తి ప్రధాతలైన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర,అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేర్లు పెట్టినట్లు వివరించారు. మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి, పొదిలి 120 కోట్ల రూపాయలతో పట్టణ ప్రజల త్రాగునీటి కోరకు ప్రతి ఇంటికి కొళాయి ప్రణాళిక, ట్రాఫిక్, డ్రైనేజీ సమస్యకు పరిష్కారం, ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారని వారికి పొదిలి పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పీటిసి వేల్పుల వెంకటేశ్వర్లు, కల్లూరి రవికుమార్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రాయపాటి మస్తాన్, సైకిల్ షాప్ కాసిం,శ్రీ బుచ్చిబాబు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ నాణ్యతపై సీబీఐ విచారణ జరపాలి

**పవిత్రమైన తిరుమల టీడీపీ, వైసీపీలకు రాజకీయ కేంద్రంగా మారడం దౌర్భాగ్యం**

**జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 19)
నెల్లూరు ప్రెస్ క్లబ్ లో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తిరుమల పవిత్రత అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును కలిపారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించడం అత్యంత ఆందోళనకరమైన అంశం అని అన్నారు. గతం నుండి తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయాలకు వేదికగా మార్చుకోవడం అనేది టీడీపీ, వైసీపీలకు అలవాటుగా మారిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నపుడు పింక్ డైమండ్ అని ఒక వివాదాలు లేవనెత్తారని, వైసీపీ రాజకీయంగా ఎన్నికలకి వాడుకొని లబ్ధి పొందడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ శ్రీవాణి ట్రస్ట్‌కి సంబంధించి పదివేల రూపాయలు కట్టించుకుంటున్నారు 300 రూపాయలకే రశీదు ఇస్తున్నారు అని రాజకీయంగా వాడుకున్నారని అన్నారు. గతంలో చెన్నైకి చెందిన చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తిపై తిరుమల అంశంలో వైసీపీ ఆరోపణలు చేసి తమ ప్రభుత్వం రాగానే అందలం ఎక్కించిన విషయాన్ని ఎవరూ మారువలేదన్నారు. మన రాష్ట్రంలో దురదృష్టకరమైనటువంటి ఈ పరిణామాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు గారు చేసిన వ్యాఖ్యల పట్ల రాష్ట్ర స్థాయి విజిలెన్స్ దర్యాప్తుతో పాటు హిందూ మతతత్వ పార్టీగా చేర్పుకునే బీజేపీ ప్రభుత్వం సీబీఐ విచారణ కూడా జరపాలని డిమాండ్ చేశారు.

# అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 19)
మార్కాపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అన్న క్యాంటీన్ను ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఎన్డీఏ నేతలతో కలిసి ఈరోజు రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతలో భాగంగా పేదల ఆకలి తీర్చేందుకు ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే దుర్మార్గంగా పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసి వేశాడని ఆయన మండిపడ్డారు. పేదల ఆకలి తీర్చేందుకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్లకు మించి జగన్ అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనవంతులు మాదిరిగా పేదవాడి కడుపు నింపేందుకు రుచి శుచిగా అన్ని వసతులతో అన్నా క్యాంటీన్లను చంద్రబాబు ఏర్పాటు చేస్తుంటే జగన్ ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. అన్ని వసతులతో అన్న క్యాంటీన్ భవనం అవసరం లేదని, కాకా హెూటల్ సరిపోతుందని చెప్పిన జగన్ మరోసారి తన పెత్తందారితనం బయటపెట్టాడని విమర్శించారు. అన్న క్యాంటీన్‌ను మూసివేసిన రోజు నుంచి ఇప్పటివరకు ఐదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశినాథ్,టీడీపి సీనియర్ నాయకులు కందుల రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మౌలాలి, బిజెపి నాయకులు కృష్ణారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పక్కలగడ్డ మల్లికార్జున, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ కోడింగ్ వారోత్సవం సందర్బంగా క్విజ్ పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)
జాతీయ కోడింగ్ వారోత్సవాన్ని పురస్కరించుకుని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలులో ప్రత్యేకంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానంపై తమ అవగాహనను మెరుగుపరచుకోవడానికి అద్భుతమైన అవకాశం కల్పించారు. ఈ క్విజ్ పోటీలు సెప్టెంబర్ 19న కళాశాల ఆవరణంలో ఉదయం 11:00 గంటలకు ప్రారంభమయ్యాయి. విద్యార్థినులు గ్రూపులుగా పాల్గొని, టెక్నాలజీ, కోడింగ్, కంప్యూటర్ సైన్స్ అంశాలపై తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో విజేతలకు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి యు.సరళచే బహుమతులు అందజేయబడ్డాయి. జాతీయ కోడింగ్ వారోత్సవం ద్వారా విద్యార్థినుల్లో కోడింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించి, వారి సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల భవిష్యత్తుకు ప్రాధాన్యంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు యు.సరళ , వై.సుష్మ, ఏమ్.హేమ, వై. పావని , ఇతర అధ్యాపక వర్గం సహకారాన్ని అందించారు.

## 14 మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరిక

**నెల్లూరు ఆర్య వైశ్య సంఘం నాయకుడు ముక్కాల ద్వారకనాథ నాతో సహా టిడిపిలో చేరిక**

**స్వాగతం పలికిన ఐటీ మంత్రి నారా లోకేష్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 19)
నెల్లూరు నెల్లూరు పట్టణ వైశ్య ప్రముఖ నాయకుడు ముక్కల ద్వారకనాథ్ ఆధ్వర్యంలో 14 ముందే కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వీరికి అపూర్వ స్వాతం పలికి కండవాలగపి తెలుగుదేశం పార్టీలో చేర్పించుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలవంతం చేయాలని ఆయన కోరారు. ఏ ఒక్కరు కూడా బేషద్వాలు పెట్టుకోకుండా ప్రతి ఒక్కరు పార్టీకి కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం పేరుతో కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 19)
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా, ఇంతవరకు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు, వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు 20వ తేదీ శుక్రవారం, ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని కొత్తపల్లెపాలెం గ్రామంలో ఉదయం 9 గంటలకు ప్రజా వేదిక నిర్వహించబడుతుందన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, వందరోజుల పాలనలో సాధించిన ప్రగతిని గ్రామస్తులకు వివరిస్తారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు కూడా పాల్గొంటారు. అదే సందర్భంలో... సచివాలయాల సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి ప్రగతి వివరాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేస్తారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

## కంభం పట్టణ నూతన సీఐగా మల్లికార్జున బాధ్యతలు




(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 19)
కంభం పట్టణ నూతన సీఐగా కె. మల్లికార్జున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఐ మల్లికార్జున మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరకట్టడికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రజలకు ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయాలి

## వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు










(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 19)
ప్రజలకు ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీ విధానంలో ప్రజలు ఉచితంగా ఇసుకను బుక్ చేసుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్‌ను గురువారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ప్రజలకు తక్కువ రేటుకు ఇసుకను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. క్షేత్ర స్థాయిలో ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఇసుక సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ ప్రకారం ఇసుకను ఉచితంగా ఇవ్వడమే కాకుండా ఆ ఇసుకను ఇంటివద్దకే డెలివరీ చేసే సదుపాయంను కూడా అందుబాటులోకి తీవడం జరిగిందన్నారు. ఇందుకొరకు కేవలం రవాణా మరియు నిర్వహణ ఖర్చులను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఉచితంగా ఇసుక పొందడానికి ప్రజల సౌకర్యార్థం గనులు, భూగర్భ శాఖ లచే ప్రత్యేక ఏపీ శాండ్ పోర్టల్ ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇసుక కావాల్సిన ప్రజలు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో ఒంగోలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మైనింగ్ డిడి జగన్నాథరావు, లారీ యాజమాన్యం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మకుంటలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 19)
కనిగిరి మండలం తుమ్మ కుంట పంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ ఇండ్ల రత్తమ్మ. సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శి శ్రీను, వెల్ఫేర్ వీరబ్రహ్మం, టిడిపి నాయకులు ఇండ్ల రామకృష్ణ, కంపనీ శీను, నారబోయిన నాగయ్య, మాజీ ఎంపీటీసీ నారబోయిన వెంకటేశ్వర్లు, ఇండ్ల శీను.తుపాకుల యోగయ్య, నారబోయిన కొండయ్య, స్కూల్ టీచర్లు , విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ గురించి తెలియచేస్తూ మురుగుకాలువ దగ్గర బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు.

## విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)
ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ స్కూళ్లల్లో(పి.వి.ఆర్ బాలుర హై స్కూల్, పి.వి.ఆర్ బాలికల హై స్కూల్, రాంనగర్ హై స్కూల్, డి.ఆర్.ఆర్.యం హై స్కూల్, బాలాజీ నగర్ హై స్కూల్) సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా క్విజ్, వ్యాస రచన, ఉపన్యాసాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి.ఆర్ బాలుర హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, పరుగు పందెం , షాట్ పుట్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ కె.వెంకటేశ్వరావు వాలీ బాల్ ఆటను టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు పి.వి.ఆర్ బాయ్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రాధిక, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ సి.హెచ్ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, 2వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాబ్జి , వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శకంగా ఇసుక పంపిణీ చేయాలి

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 19)
జిల్లాలో ప్రజలకు సులభతరంగా, పారదర్శకంగా ఇసుకను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి ఏపీ సాండ్ మేనేజ్మెంట్ సిస్టం (ఏపీ సాండ్ పోర్టల్) పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ జిల్లాలో ఇసుక పంపిణీ వివరాలను సీఎంకు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను అందిస్తున్నామని, ప్రస్తుతం 30 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. పోతిరెడ్డి పాలెం, సంగం, సురాయపాలెం స్టాక్ యార్డ్ ల నుంచి ఇసుకను సరఫరా చేస్తున్నామని చెప్పారు. డీసిల్టేషన్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. అక్టోబర్ 15 నుంచి పల్లిపాడు, మినగల్లు, విరువూరు, పడమటి కంభంపాడులో ఓపెన్ ఇసుక రీచ్ లు మాన్యువల్ పర్మిషన్ తో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రజలకు మరింత అందుబాటులో ఇసుక లభ్యమవుతుందన్నారు. ఇప్పటికే రూ. 380 నుంచి ధర తగ్గించి రూ. 350 కు టన్ను ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. స్టాక్ యార్డ్ లలో ఆలస్యం లేకుండా వాహనాలకు ఇసుకను లోడ్ చేసి పంపేలా చర్యలు చేపట్టామని సీఎంకు వివరించారు. ఇసుక అవసరమైన ప్రజలందరూ కూడా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ పోర్టల్ లో జనరల్ కన్స్యూమర్ గా ఇసుకను బుక్ చేసుకోవచ్చని, స్థానిక సచివాలయాల్లో కూడా ఇసుకను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజలకు నిబంధనలను సులభతరం చేసి ఇసుకను సరఫరా చేయడంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఇసుక కొరత లేకుండా, ఆలస్యం లేకుండా ఇసుకను అందించాలన్నారు. సచివాలయాలు, ఆన్లైన్ పోర్టల్ లో ఇసుక బుక్ చేసుకున్న వారికి స్లాట్ ల వారీగా సమయం కేటాయించి ఎక్కడా ఆలస్యం లేకుండా ఇసుకను పంపిణీ చేయాలని సూచించారు. ఇసుక పంపిణీ విధానం పట్ల ప్రజలందరూ కూడా అభినందించేలా పనిచేయాలని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మైన్స్ డిడి శ్రీనివాస్ కుమార్, డిటిసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఆర్డీవో మలోల, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడాకారులు ఎంపిక





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 19)
మండల కేంద్రమైన ఉలవపాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడాకారులు ఎంపిక గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1, స్కూల్ హెడ్మాస్టర్ శివ నాగేశ్వరావు, ఎంఈఓ 2 రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 శివ నాగేశ్వరావు మాట్లాడుతూ ఉలవపాడు మండల స్థాయిలో అన్ని స్కూల్ నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చాటిన వారు డివిజన్ స్థాయిలో జరిగే పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంఈఓ-2 రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా కూడా ప్రాధాన్యత ఇవ్వడం వలన శారీరక, మానసిక ధృడతం కలిగి ఉంటారని ఆయన అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు మండల కోఆర్డినేటర్ రమాదేవి, జీవన్ కుమార్, ఓ.శ్రీనివాసులు, టి.శ్రీనివాసులు, బాలయ్య, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, అంజలి, లక్ష్మి పాల్గొని నియోజవర్గ స్థాయి క్రీడాకారులని ఎంపిక చేశారు. కబడ్డీ, వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ క్రీడ అంశాలు మీద ఎంపికలు జరిగాయి. ఎంపికైన క్రీడాకారులు నియోజవర్గ స్థాయి పోటీలో పాల్గొంటారని మండల కోఆర్డినేటర్ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సుధాకర్,భాస్కర్, విజయ్ కృష్ణ, ఫణి రాజు,ఉమామహేశ్వరి, మానస, అరుణ, శ్రీనివాసులు, నరసింహారావు, నాగేశ్వరావు, రాంబాబు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 19)
స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలలో ఈ వేస్టేజ్ పై అవగాహన కలిగించి ఈ వేస్టేజ్ సేకరించడం జరిగింది. అనంతరం మ్యాప్స్ మై ఇండియాను ఉపయోగించి చెత్త దెబ్బలను గుర్తించి వాటిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఆర్డీఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా కనిగిరి డివిజన్ వ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని చెప్పారు.పరిశుభ్రమైన, స్వచ్ఛమైన పట్టణాలు గ్రామాలే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోషఫ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొని తమ విధిగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త చెదారం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి,పురపాలక సంఘం ఆర్.ఐ ప్రదీప్, ఎఈ కోటేశ్వరరావు,హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరీ కార్యదర్శులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,రెవిన్యూ సిబ్బంది, పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## హనుమంతునిపాడు ఎస్ఐగా కె మాధవరావు




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 19)
హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కె మాధవరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.మాధవరావు మాట్లాడుతూ శాంతి భద్రతలపరి రక్షణకు కృషిచేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సోమిశెట్టి శ్రీదేవి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 19)
పొదిలి నూతన మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాసులును గురువారం టీడీపీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com